THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 100046 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H 92

సంపుటి: 18 సంచిక: 323 ** హైద్రాబాద్, శుక్రవారం, 10-12-1965 ** 4 పేజీలు 7 పైసలు

Ex-V File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిశాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

రహస్య డాక్యుమెంటును మింగాలని యత్నించిన కంపెనీ యజమాని

బొంబాయి, డిసెంబరు 9

బొంబాయిలోని వాడ్‌గాడిలో వున్న డైస్టఫ్‌మాన్యుఫాక్చరర్స్ కంపెనీ యజమాని ఇన్‌కమ్‌టాక్స్ అధికారులు సోదా ప్రారంభించినప్పుడు ఒక ముఖ్యమైన పత్రాన్ని మింగేయాలని ప్రయత్నించగా, అధికారులు వెంటనే పట్టుకొని ఆ పత్రాన్ని లాగుకొన్నారు.

ఇప్పటికి 7న్నర లక్షలు కళాకారుల వసూళ్లు

ప్రధానికి పదిలక్షలైనా ఎన్. టి. ఆర్ బృందం సమర్పణావకాశం

(మా విలేఖరి)

సికింద్రాబాద్, డిసెం 9

దేశరక్షణనిధిని సేకరిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది కేంద్రాల్లో సాంస్కృతిక ప్రదర్శనలిచ్చిన తెలుగు చలనచిత్ర కళాకారుల బృందం శ్రీ ఎన్. టి. రామారావు నాయకత్వాన ఇప్పటికి 7 న్నర లక్షలు వసూలు చేసింది. ఇటీవలనగరాల్లో నిధివసూళ్ళు, సాంస్కృతిక ప్రదర్శనల వసూళ్లు అన్నీ కలిపి కనీసం పదిలక్షలయినా ఈ కళాకారుల కృషివల్ల ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికి అందజేయబడుతుందని ఆశిస్తున్నారు.

శ్రీ ఎన్. టి. రామారావుబృందం ఈ ఉదయం నగరానికి వచ్చింది. ఈ సాయంత్రం సికింద్రాబాద్ వీధుల్లో ప్రజల్లోకి, దుకాణాల్లోకి వెళ్ళి కళాకారులు రక్షణనిధి వసూలు చేశారు. ఆడవాళ్లు, పిల్లలు, మునిసిపల్ వారు కూడా వచ్చి తమకు తోచినది కళాకారుల జోలెల్లోవేసి కళాకారుల కృషికి ప్రోత్సాహం కల్పించారు. సికింద్రాబాదులో గాంధీజీ జయంతి నాడు శ్రీ ఎన్. వి రంగారావు, శ్రీ ఎన్. టి. రామారావు పుష్పమాలలు వేసి ఆ పిమ్మట నిధి వసూళ్ళకై తమబృందముతో అక్కడచేరిన దాదాపు పదివేల మంది జనసమూహంలోకి చొచ్చుకు వెళ్లారు. బస్సుల్లో వెళుతున్న వారి వద్దనుండి, సైకిళ్ళమీద మోటార్లలో స్కూటర్లపైన వెళుతున్న వారివద్ద నుండి, చివరకు బందోబస్తు డ్యూటీలో ఉన్న పోలీసుఅధికారుల నుండికూడా కళాకారులు రక్షణనిధిని వసూలు చేశారు.

రేపు మధ్యాహ్నంనుండి హైదరాబాద్ సికింద్రాబాద్ కళాకారులు వసూళ్ళ యాత్ర జరుపుతారు. జనసమూహాన్ని క్రమశిక్షణలోనే ప్రవర్తిస్తున్నందున బందోబస్తు ఏర్పాట్లు తగినంత ఉన్నందున దుకాణదారులు ఈ నిధి సేకరణలో తమ పూర్తి సహాయ సహకారాలు అందజేయగలరని భావించబడుతున్నది.

ఈ కళాకారుల యాత్రలో నిధి వసూళ్ళు అధికంగా విజయవాడ, మచిలీపట్నం, నిడ్డాల మున్నగు కేంద్రాల్లో జరగినట్లు తెలుస్తున్నది.

నగర వ్యాపారస్తులనుండి 36 వేలగ్రాముల బంగారం సేకరణ

హైదరాబాదు, డిసెం 9:- ప్రధానమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికి సమర్పించు బంగారం బాండ్లలోమదుపు పెట్టేందుకు గాను హైదరాబాదు వ్యాపార వర్గాలవారు ఇప్పటికి 36 వేల గ్రాముల బంగారాన్ని సేకరించినట్లు బంగారుబాండ్ల సేకరణసంఘం కన్వీనర్ శ్రీ కొత్తూరు నీతయ్య గుప్త నేడు వెల్లడించారు. ధాన్య వ్యాపారస్తులు, మూసిమిట్టల యజమానులు, పప్పుదినుసుల వ్యాపారులు, బియ్యంమిట్టల వారు కలిసి 19 వేల గ్రాములిస్తున్నారు. జరగండ జరుగు కిరాణా వర్తకులు 6వేలగ్రాము లివ్వగా సిద్దంబర్ బజారు స్వర్ణ వ్యాపారులు 850 గ్రాములిస్తున్నారు. మీరాలంమండి కూరగాయల వర్తకులు 600 గ్రాములిస్తున్నారు. ఇంకా బంగారము సేకరణకై నిరంతరకృషి సాగుతున్నది.

గోధుమకోటా, వాడకాల అస్తవ్యస్తస్థితి

హైదరాబాద్, డిసెం 9

జంటనగరాల్లో ప్రజలకు గోధుమలు దొరకడంలేదుగాని జిల్లాల్లో గోధుమ కోటాలు మాత్రంకొనేవారులేక మిగిలిపోతున్నాయంటున్నారు. కిందటేడు ఏప్రిల్ నుండి ఈ సంవత్సరము మార్చి వరకూ వివరాలుతూస్తే పూర్తిగా గోధుమకోటాను రాష్ట్రం వాడుకున్నవెల ఒక్కటైనా వాలేదట. ఉదాహరణకు కిందటేడు ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి 8వేల మెట్రిక్ టన్నుల గోధుమ కేటాయించగా 4098 టన్నులు మాత్రమే వాడకమైంది. మళ్ళీ ఈ యేడు మార్చిలో వాడకము 4 వేల టన్నులు మాత్రమేఉంది.

పైగా రాష్ట్రానికి కేంద్రం ఇచ్చే గోధుమ కోటాకూడా ఒకతీరులో లేదు. కిందటి ఏప్రిల్‌లో 8 వేల టన్నుల గోధుమ ఇచ్చిన కేంద్రము ఈ యేడుజనవరిలో 10 వేల టన్నులిచ్చి మళ్ళీ మార్చినాటికే 4 వేల టన్నులకు కోటాకు దించివేసింది.

ఫ్రాన్సు నుండి రొడీషియాకు నూనె సప్లయి

లిస్బన్, డిసెం 9

ఫ్రాన్సు అయిలు టాంకరు 'ఆంటినా' 18 వేల టన్నుల కూడాయిలును మొజాంబిక్‌లోని బైరారేవులో ఖాళీచేసింది. ఇచ్చటినుండి పైపులైను ద్వారా ఈనూనెను రొడీషియాలోని ఉరేశాలికి పంపుతారు.

రాష్ట్రసాంస్కృతిక చైతన్య సిద్ధికి ముఖ్యమంత్రి ప్రోత్సాహం

మనరంగస్థలంనమితిస్థాయివరకూ విస్తరించాలని ఆకాంక్ష: ఆంధ్రనాటక కళా పరిషత్తు 24 వ వార్షికోత్సవాల ప్రారంభం

(మా విలేఖరి) హైదరాబాదు, డిసెంబరు 9

ఆంధ్రుల కళాభిరుచికే వన్నెలుదిద్దిన రంగస్థలం ఒక్క రాజధానిలోనేకాక జిల్లాకేంద్రాలకూ సమితి కేంద్రాలకుకూడా విస్తరించి సాంస్కృతిక చైతన్య కారకం కావాని ఈ ఉదయము ఆంధ్రనాటక కళాపరిషత్తు 24 వ వార్షికోత్సవాల్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు.

కళాపరిషదుత్సవాలు ఉదయం నటరాజ పూజతో ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఆంధ్రనాటకరంగ వైభవ ప్రశస్త్యాలను పేర్కొని ఇది నువిస్తరించవలసినదనీ ఒక్క రవీంద్ర భారతి చాలదనీ, ఇటువంటి ప్రధాన పట్టణాలన్నింటా ఏర్పడాలనీ అందుకు రంగస్థల నటులు, నిపుణ కళాకారులు పూనుకొని నిధులు సేకరించి తమ కళాపిపాసను రాష్ట్ర సాంస్కృతిక చైతన్య సాధనముగా వినియోగిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. కళాకారులు పూనుకుంటే ఇది సుసాధ్యమంటూ శ్రీ బ్రహ్మానంద రెడ్డి రక్షణనిధికి శ్రీ ఎన్. టి. రామారావు బృందం 10 లక్షలయినా సమర్పించబోతున్న విషయం ఉదాహరించారు. ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలు నాటకరంగాభివృద్ధికి సామరస్యానికి తోడ్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

జిల్లా చరిత్ర చాలలోను వ లలను బహిరంగ నాటకశాలలను నిర్మిస్తే నాటకకళతోపాటు నృత్య, సంగీత కళలు కూడా రాష్ట్రమంతటా బాగాఅభివృద్ధి పొందుతాయనీ ఈ ఉద్యమాన్ని సమితిస్థాయి వరకు నడిపించే కృషి చతుర్థ పంచవర్ష ప్రణాళికలోనైనా జారీరూపం దాల్చగలదని విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

సుశిక్షితులయిన భావిపౌరులు కావలసిన మన బాలబాలికల మనోవికాసానికి సాంస్కృతిక రంగంలో మనంఇంతవరకు ఏమీచేయలేదని హైదరాబాద్‌లో బాలల థియేటర్ ఏర్పాటుకలంపు ఉందనీ త్వరలో నే దేశవ్యాప్తంగా ఈ ఉద్యమానికై ఒక కేంద్ర సంఘం ఏర్పడనున్నదనీ ముఖ్యమంత్రి తెలియజేశారు.

నాటక శిక్షణాలయాన్ని నెలకొల్పిన ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘాన్ని ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీని ముఖ్యమంత్రి అభినందించారు.

"రిపర్టరీ" శాఖలవలనే ఇప్పటి పరిస్థితులలో నాటక కళను వృత్తిగా స్వీకరించిన నటీనటులు బయలుదేరగలరనీ, రిపర్టరీ శాఖలు జీతాలిచ్చి వృత్తి నటీనటులను నియమించాలనీ ఈ పని ముందుగా రవీంద్ర భారతి చేపట్టి తక్కిన శిక్షణాలయాలకు మార్గదర్శకం కావాలనీ శ్రీ బ్రహ్మానంద రెడ్డి కోరారు.

ఉత్సవాల ఆహ్వాన సంఘాధ్యక్షులు పరాయత్‌రావ్ శాఖమంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య స్వాగతోపన్యాసమిస్తూ ఈ ఉత్సవాల ద్వారా వసూలయిన మొత్తంలో మిగిలిన సొమ్ము దేశ రక్షణ నిధికి విరాళమివ్వనున్నట్లు ప్రకటించారు.

కళాభిమాని, కళాపోషకులు అయిన శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిత్వంలో నాటక రంగానికి ఎన్నో ఉత్తమపథకాలు అమలు జరుగగలవని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

నేటి నటుడు సంపూర్ణంగా నాటకరంగానికి అంకితమై, తద్వారా పుష్కలమైన జీవనోపాధి పొందాలనీ సమాజంలో నటుడికి ఉన్నతమైనస్థానం లభించాలనీ యివి రెండూ సిద్ధించగల పరిణామాలన్ని ప్రభుత్వం పరిశీలించాలని ఆయన ప్రతిపాదించారు.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు తెచ్చిన సాంస్కృతిక చైతన్యాన్ని గురించి పరిషదధ్యక్షుడు రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలమంత్రి డా॥ ఎం. ఆర్. అప్పారావు, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ వసంత సూర్యచంద్రరావులు ప్రసంగించి రంగస్థలాభివృద్ధికి ఇతోధికమైన కేటాయింపుల ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

శ్రీ రాజ వెంకటామయ్య వందన సమర్పణ అనంతరం సంగీత నృత్య కళాకారుల బృందం నృత్యాలతో నాల్గు దినాల నాటక నాటికా పోటీ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

మధ్యాహ్నం శ్రీ గోపాల స్వామి నాయుడు పోటీలకు ప్రారంభోత్సవం జరుపుతూ మన రంగస్థలాభివృద్ధికి జరుగవలసిన సంస్కరణలను ప్రస్తావించారు.

నేపాల్ రాజుకు గాంధీజీ రచనల బహూకరణ

వార్ధా, డిసెం 9

సేవాగ్రామంలోని గాంధీమహాత్ముని ఆశ్రమాన్ని నేపాలు రాజదంపతులు సందర్శించిన సందర్భములో, గాంధీజీ రచనల మూడు సంపుటాలు వీరికి బహూకరించబడ్డాయి. రాజమహేంద్ర ఆశ్రమవాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నిజాతుల ప్రజలలో మహాత్మా గాంధీఆదర్శాలగు శాంతి, ప్రేమల ప్రచారముచేసే ఆచరణలోనికి తీసుకొని రావడానికి కృషిచేయాలని నేపాల్ రాజు మహేంద్ర కోరారు.

వార్ధా మున్సిపల్ కమిటీ వార్ధా శిక్షామండలి సంయుక్తంగా తమకు జరిపిన సన్మానంలో ప్రసంగిస్తూ ఘర్షణలు స్పర్థలు అధికంగాకల ఈ రోజులలో మహాత్మాగాంధీ ఆదర్శాలను ఎక్కువగా ప్రచారంలోకి తేవలసి ఉన్నదని మహేంద్రఅన్నారు. వార్ధాలో గాంధీజీ అనుయాయులు సహచరులు గాంధేయ సిద్ధాంతాల ప్రచారాన్ని కొనసాగిస్తూ ఉండటంతమకు సంతోషముగా ఉన్నదన్నారు.

ఇండియా నేపాల్ సంబంధాలు సంతృప్తికరం

నేపాల్-భారతదేశాల సంబంధాలు సంతృప్తికరంగా ఉన్నాయని నేపాల్ రాజు మహేంద్ర ప్రకటించారు.

నాగపూర్ విశ్వవిద్యాలయం సమర్పించిన సన్మానపత్రానికి సమాధానమిస్తూ మహేంద్ర విశ్వవిద్యాలయాల వంటి సంస్థలు ఉభయదేశాల సంబంధాలను అభివృద్ధిపరచడానికి తోడ్పడవచ్చని సరైన సమాచారాన్ని వ్యాపింపచేయాలనికోరారు.

ఆఫ్రికా నుండి బ్రిటిషు దౌత్య సిబ్బంది తరలింపునకు ఏర్పాట్లు

ఆఫ్రికా ఐక్యతా సంస్థ అల్టిమేటం దృష్ట్యా, బ్రిటన్ తీసుకొన్న చర్య

కైరో, డిసెంబర్ 9

ఆఫ్రికా రాజ్యాలు బ్రిటన్‌తో దౌత్యసంబంధాలను తెంచుకొనుటకు నిశ్చయించుటమువల్ల ఆఫ్రికాలోని దౌత్యసిబ్బందిని స్వదేశానికి తరలించుటకు వీలుగా తగిన ఏర్పాట్లను ముందుగానే చేసి ఉంచమని ఆఫ్రికా దేశాలలోని తమ దౌత్య కార్యాలయాలకు బ్రిటన్ ఆదేశించింది.

ఆఫ్రికా దేశాల సమైక్యతా సంస్థ ఇటీవల ఆడిస్ అబాబాలో సమావేశమై, బ్రిటన్ డిసెంబరు 15వ తేదీలోపల స్మిత్‌తిరుగుబాటు ప్రభుత్వాన్ని అణచి వేయకపోతే, బ్రిటన్‌తో దౌత్య సంబంధాలను తెంచు కొంటామని చేసిన హెచ్చరికను పురస్కరించుకుని ముందు జాగ్రత్త కొరకు బ్రిటన్ ఈ చర్య తీసికొన్నది.

ఈబిలువు వసుసరించి అన్ని ఆఫ్రికా దేశాలూ ఇందుకు పూనుకొనకపోయినా, కొన్ని రాజ్యాలయినా ఇందుకు పూనుకొనవచ్చని భావింపబడుతున్నది.

నేడే మ॥ 12-30కు మహత్తరమైన విడుదల

నేరాన్ని మీ నేత్రాలతో తిలకించండి
మృత్యు దేవతవలలో చిక్కుకొన్న తొమ్మిది మందికి ఇక తరణోపాయంలేదు
శంకర్ జైకిషన్ కావ్యమైన సంగీతంతో

ఎన్. ఎన్. సిప్పీస్ :

* గుమ్నామ్ *

(ఈస్ట్‌మన్ కలర్) (వయోజనులకు మాత్రమే)

తా॥ నందా, మనోజ్, మహమూద్, ప్రాణ్, హెలన్, ధుమల్, తరుణ్ బోస్, మన్‌మోహన్, హీరాలాల్, లక్ష్మీచ్ఛాయ, మదన్‌పురి.

దర్శకత్వం: రాజా నవాతే సంగీతం: శంకర్ జైకిషన్
పాటలు: శైలేంద్ర, హసరత్ జైపురి ఫొటోగ్రఫీ: కె. హెచ్. కపాడియ

నౌరంగ్ హైద్రాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

మరియు రీగల్ - బారంగాబాద్ రమేష్ - నిజామాబాద్

—విజయ రిలీజ్

ప్రధాన మంత్రి రాక

11-12-1965 తేదీన సా॥ 5-00 గంటలకు ఫతేమైదానంలో బహిరంగ సభ

ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి దయచేసి సా॥ 4-30 గంటలకు ముందుగానే మీ స్థానంలో వచ్చి కూర్చోండి.

ప్రవేశ పద్ధతి



ఎ. బ్లాకు (ఆహూతులు)

ప్రధాన మంత్రి ప్రభృతులు, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ఎం. పి. లు, ఎం. ఎల్. ఏ. లు, అనధికార ప్రముఖులు, సువర్ణదాతలు, స్త్రీలు.

బి. బ్లాకు (ఆహూతులు)

మునిసిపల్ కౌన్సిలర్లు, ప్రభుత్వ అధికారులు, ఇతర అనధికార ప్రముఖులు, సువర్ణ దాతలు.

సి. డి, ఇ, ఎఫ్, జి. హెచ్, బ్లాకులు:— ప్రజలు 1, 2, 3, 4 గేట్లనుండి ప్రవేశం.

"X" గేటు, ప్రధాన మంత్రి, రోజావర్గం ఆహ్వాన పత్రాలు కలవారికి ప్రత్యేకించబడినది.

టి. రామచంద్రరావు
డైరెక్టర్, సమాచార, పౌరసంబంధశాఖ.

కావలెను

అనుభవంగల టర్నర్ అండ్ డైమేకర్: వ్యక్తిగతంగా సంప్రదించండి:

దక్కన్ స్టేన్‌లెస్ స్టీల్ అండ్ వైర్ ఇండస్ట్రీస్

19/4, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

26 వ సంయుక్త వారం



ఆటలు: 2-00, 6-00, 9-45.
మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) లిమిటెడ్

ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ సమావేశం

బంగారు బాండ్లలో పెట్టుబడి

ఆదిలాబాద్, డిసెంబర్ 9

ఆదిలాబాద్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ వెంకటరమణగుప్త డిసెంబరు 6వ తేదీ ఆదిలాబాద్ బార్ అసోసియేషన్‌లో జరిగిన సమావేశములో 50 గ్రాముల బంగారాన్ని జాతీయ రక్షణ బంగారు బాండ్లలో పెట్టుబడి పెట్టారు.

15గురు న్యాయవాదులు కూడా క్రింద పేర్కొన్న విధముగా బంగారాన్ని బాండ్లలో పెట్టుబడి పెట్టారు.

శ్రీయుతులు గోవిందరావు 50 గ్రాముల బంగారు, జాతీయరక్షణనిధికి 50 రూపాయలు, రక్షణ బాండ్లు 500 రూపాయలు; యం. రాములు 25 గ్రాముల బంగారము; రాజారాం 25 గ్రాముల బంగారము, రక్షణనిధికి 25 రూపాయలు; శ్రీ హరి 80 గ్రాముల బంగారము; పి. శ్రీహరి రావు (ప్రభుత్వ న్యాయవాది) 20 గ్రాముల బంగారము దామోదరరావు 20 గ్రాముల బంగారము; ఎ. లింగారెడ్డి 20 గ్రాముల బంగారము; ఇస్మాయిల్ ఖురేషీ 20 గ్రాముల బంగారము; లక్ష్మీకాంతరావు 10 గ్రాముల బంగారము; వెంకటరెడ్డి 10 గ్రాముల బంగారము; కె. ఆళన్న 10 గ్రాముల బంగారము; వామనరావు 10 గ్రాముల బంగారము; యస్. యస్. షా 20 గ్రాముల బంగారము.

పండ్లతోటలను కాపాడడానికి రాకెట్లు

తిరిపిసి, డిసెంబరు 9

ప్రత్యేకముగా స్థాపింపబడిన వడగండ్ల వాన నిరోధక కేంద్రాలు యీ సంవత్సరము 170,000 హెక్టార్లలోని పండ్లతోటలను వడగండ్ల వాననుండి కాపాడాయి. ఈపండ్లతోటలు తూర్పు జార్జియాలోని అఖజాన్ లోయలో ఉన్నాయి. కేంద్రాలలో యేర్పాటు చేయబడిన రాడార్ పరికరాలువస్తున్న మేఘాల ఆచూకీని కనిపెట్టి వేస్తాయి అప్పుడు ఒక మిశ్రమముతో నింపబడిన రాకెట్లు ఆమేఘాలపైపునకు ప్రయోగించబడుతాయి. మిశ్రమ ప్రభావముతో మేఘాలు మామూలు వర్షముగా కురుస్తాయి.

ఆంధ్ర విశ్వావసు సం॥
మార్గశిర కృష్ణ విదియ
సా 5-34 ఆర్ద్రి రా 7-27
ఉత్తర 6-40 వరకు
పునః తెల్ల 6-20 నుంచి
(శాలివాహనశకము: 19-9-1887)
10-12-1965 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

10 డిసెంబరు 1965 శుక్రవారం

మన విశ్వవిద్యాలయాల బిల్లులు

తిరిగి మరికొన్ని చర్చలు జరుగునంతవరకు రాష్ట్రపతి ఋత్వము ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ బిల్లుల వ్యవహారాన్ని వాయిదా వేయగలదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తమకు తెలిపినట్లు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి మొన్న లోకసభలో వెల్లడించినారు. అంతకు ముందు రాజ్యసభలో మాట్లాడుచు వివాదాస్పదంగా తయారయిన ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల బిల్లులను మరొక్కసారి కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల మధ్య చర్చలు జరుగగలవని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి ప్రకటించినారు. ఉన్నత విద్యా ప్రమాణాలకు, పవిత్రమైన విశ్వవిద్యాలయ స్వయం పరిపాలనకు గొడ్డలి పెట్టుగా రూపొందించబడిన ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల బిల్లులకు దేశములోని మేధావి వర్గాలన్నిటిలోను తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమయినది; యీ వ్యతిరేకతను జాగ్రత్తగా గమనించి ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి స్వయంగా జోక్యము కలిగించుకోనడము, విశ్వవిద్యాలయాల గౌరవానికి యేర్పడిన ప్రమాదాన్ని నివారించడానికి స్వయంగా ప్రయత్నించుచుండడము ప్రజాస్వామిక వాదులందరికి సంతోషాన్ని సంతృప్తిని కలిగించగలదు; యిందుకు ప్రధాన మంత్రికి మా హార్దిక అభినందనలు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు (శ్రీ) డి. యస్. రెడ్డి మొన్న హైదరాబాద్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి జోక్యాన్ని హర్షించి అందుకు స్వాగతము తెలిపినారు. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు శ్రీ డి. యస్. రెడ్డి హ్యాట్యాన్నించినట్లు ప్రభుత్వము రూపొందించిన యిటీవలి విశ్వవిద్యాలయాల బిల్లులను గమనించినప్పుడు సెక్రటేరియట్‌లో ఉన్న వారికెవరికి విశ్వవిద్యాలయము అంటే యేమిటో తెలియదను భావము కలుగడము సహజము. విశ్వవిద్యాలయ స్వయం పాలనా ప్రతిపత్తి, ఉన్నత విద్యాప్రమాణాలకు, విశ్వవిద్యాలయ గౌరవ మర్యాదలకు భంగము కలిగించెడి యీ బిల్లులకు వ్యతిరేకంగా ఉస్మానియా విశ్వవిద్యాలయములోని అధ్యాపకులు, ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటు, సిండికేటు యేకగ్రీవముగా ఒకే కంఠముతో, భిన్నాభిప్రాయాలు లేకుండా తమ అభిప్రాయాన్ని ఉద్ఘాటించినారు. ఎందరు యెన్ని కవ్వింపు మాటలు మాట్లాడినప్పటికిని ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సెనేటు, సిండికేట్లు ప్రత్యేకించి ఉపాధ్యక్షులు యెంతో హుందాతో, సంయమనముతో అక్రమ విధానాల పట్ల తమ తీవ్ర వ్యతిరేకతను; అసంతృప్తిని ప్రతిధ్వనించినారు.

ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయమే కాదు, నిజానికి దేశములో విద్యా విషయాలు తెలిసిన వారెవరును యీ బిల్లులను సమర్థించలేరు. కేంద్ర విద్యామంత్రి, దేశములోని ప్రముఖ విద్యావేత్తలు, విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్, అంతర్విశ్వ విద్యాలయ బోర్డు; రాష్ట్రములోని పత్రికలు, బయటి పత్రికలు అసమంజసమైన యీ బిల్లులను గట్టిగా ఖండించుట జరిగినది. ఈబిల్లులు పార్లమెంటులోపల గూడ తీవ్రమైన ఆందోళనను కలిగించినవి. మన విశ్వవిద్యాలయాల స్వయం పాలనా ప్రతిపత్తి వివాదాంశముగా తయారయినది గనుక విదేశాల విద్యాసంస్థలు గూడ అసంతృప్తితో తమ సహాయాన్ని నిలిపివేయడానికి ఆలోచించుచున్నట్లు శ్రీ డి. యస్. రెడ్డి మొన్నటి పత్రికా గోష్ఠిలో వెల్లడించినారు. అనగా అవాంఛనీయమైన యీ బిల్లులు మనను విదేశ విద్యా వర్గాలలో గూడ నవ్వుల పాలుచేసిన వన్నమాట. శ్రీ డి. యస్. రెడ్డి వివరించినట్లు దేశములో యీరోజు అత్యవసరమయిన సమస్యలు మరెన్నో ఉన్నవి; యీ సమస్యలన్నిటిని ప్రక్కకు పెట్టి విశ్వవిద్యాలయాలమీద కత్తులు విసరడము విచిత్రమయిన విషయము. సాధారణ యెన్నికలు సమీపించుచున్నవి; మన రేకలను ప్రజానీకానికి వివరించవలసిన సమయము దగ్గరపడుచున్నదన్నమాట. ఇటువంటి సమయములో విశ్వవిద్యాలయాల విషయములో తొందరపాటు యెంతమాత్రము వివేకవంతము కాదు. ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి జోక్యము, ప్రయత్నము ఫలితంగా విశ్వవిద్యాలయాలు తమ గౌరవాన్ని నిలుపుకొనగలవనే మా విశ్వాసము.

మోమిన్‌పేట గ్రామసభ

అభివృద్ధి కార్యక్రమాల గూర్చి సూచనలు

విశాఖపట్నం, డిసెం 9

విశాఖపట్నం జిల్లాలో కెందిన మోమిన్‌పేట గ్రామ పంచాయతి ఆధ్వర్యమున ఇటీవల జరిగిన గ్రామ సభకు హైదరాబాద్ జిల్లా పంచాయతి ఆఫీసర్ శ్రీయం. యస్. రాజు పాల్గొని ప్రజోత్సవంచేస్తూ 1964 గ్రామపంచాయతి చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలకు ముఖ్యమైన అధికారములు లభించవేయడమైనది. వీనిని ఉపయోగించి గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి గ్రామాలను అభివృద్ధి పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశములో విశాఖపట్నం సహకారశాఖ సిబ్బంది శ్రీ రాధాకృష్ణ మాట్లాడుచు మన భారత దేశానికి స్వాతంత్ర్యము లభించిన తరువాత మన దేశములో ప్రజారాజ్యం నెలకొల్పబడినది. ఇందులో గ్రామ పంచాయతీలకు ఎక్కువ ప్రాముఖ్యతకలదు. గ్రామాలఅభివృద్ధి కార్యక్రమాలు గ్రామ పంచాయతీలకు ఒప్పగించబడినవి. ఇదువల్ల ప్రజలు గ్రామ పంచాయతీలతో సహకరించవలయునని కోరారు. శ్రీ కృష్ణారెడ్డి బి.డి.ఓ విశాఖపట్నం తమ ఉపన్యాసములో గ్రామ సభ యొక్క ప్రాముఖ్యమును వివరించారు. ప్రజా ప్రభుత్వములో ప్రజలపై యెక్కువ బాధ్యత కలదు. దానిని పూర్తి చేయుట ప్రతి వ్యక్తి ధర్మం. ఇటువంటి అత్యవసర సమయంలో ప్రజలు ముందంజవేసి బంగారు బాండ్లనుకొని దేశరక్షణకై ఎట్టి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని ఋజువు చేయవలెనని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి శ్రీ సారథి కృష్ణయ్య సర్పంచు అధ్యక్షత వహించారు.

సర్పంచు తమ ప్రసంగములో మన గ్రామమున 1952 సంవత్సరములో గ్రామ పంచాయతీ ఏర్పరచబడినదని అప్పటి నుండి గ్రామ పంచాయతీ యెన్నో అభివృద్ధి కార్యక్రమముల అమలుపరచి జిల్లాకు స్థాయిలో మొదటి తరగతి బహుమానము సంపాదించినదని మిగతా అభివృద్ధి కార్యక్రమాలలో కూడ ఇదే రీతిగా ప్రజలు సహకరించవలయునని కోరినారు. ముఖ్యముగా పంచాయతి ఆర్థిక పరిస్థితిని బాగుచేయవలెనని ఇందుకై ప్రజలు తమపై విధించబడిన పన్నులను సకాలమున పంచాయతికి అందజేయవలయునని సూచించారు. సర్పంచ్ తమ ఉపన్యాసంలో ఆర్థిక పరిశ్రమల మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి, పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీయుత పి. లాల్ రెడ్డి మరియు మాజీ సర్పంచు శ్రీ రాఘవేంద్రరావుగారలకు కృతజ్ఞతలు తెల్పినారు. శ్రీ విజయరావు పంచాయతి కార్యదర్శిగారు పంచాయతి యొక్క 1964-66 సంవత్సరము మరియు 1-4-1965నుండి 30-11-65 వరకు పంచాయతి యొక్క నికర ఆదాయం, ఖర్చుల నివేదికను చదివి వినిపించారు. ఈ నివేదిక ప్రకారము 1964-65 సంవత్సరంలో పంచాయతి నికర ఆదాయం రు. 5468-02 పై. మరియు ఖర్చు రు 5031-18 పై. మరియు 1-4-65 నుండి 30-11-65 వరకు నికర ఆదాయం రు. 8448-18 పైసలు ఖర్చు రు. 5031-18 పై. ప్రజల సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించి గ్రామాలను అభివృద్ధి పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశములో విశాఖపట్నం సహకార శాఖ సిబ్బంది శ్రీ రాధాకృష్ణ మాట్లాడుచు మన భారత దేశానికి స్వాతంత్ర్యము లభించిన తరువాత మన దేశములో ప్రజారాజ్యం నెలకొల్పబడినది. ఇందులో గ్రామ పంచాయతీలకు ఎక్కువ ప్రాముఖ్యతకలదు. గ్రామాలఅభివృద్ధి కార్యక్రమాలు గ్రామ పంచాయతీలకు ఒప్పగించబడినవి. ఇదువల్ల ప్రజలు గ్రామ పంచాయతీలతో సహకరించవలయునని కోరారు. శ్రీ కృష్ణారెడ్డి బి.డి.ఓ విశాఖపట్నం తమ ఉపన్యాసములో గ్రామ సభ యొక్క ప్రాముఖ్యమును వివరించారు. ప్రజా ప్రభుత్వములో ప్రజలపై యెక్కువ బాధ్యత కలదు. దానిని పూర్తి చేయుట ప్రతి వ్యక్తి ధర్మం. ఇటువంటి అత్యవసర సమయంలో ప్రజలు ముందంజవేసి బంగారు బాండ్లనుకొని దేశరక్షణకై ఎట్టి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని ఋజువు చేయవలెనని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి శ్రీ సారథి కృష్ణయ్య సర్పంచు అధ్యక్షత వహించారు.

జనవరి నాల్గవతేదీన తాష్కెంట్ సమావేశం

అవసరమైతే సంప్రదింపులలో రష్యా ప్రధాని కూడా పాల్గొంటారని అధికార ప్రకటన

న్యూఢిల్లి, డిసెం 9

జనవరి నాల్గవతేదీన తాష్కెంట్‌లో భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ల సమావేశం జరుగుతుందని రష్యా ప్రభుత్వం ప్రకటించింది. ఉభయపక్షాల కోరిక ననుసరించి, సంప్రదింపుల సందర్భంలో అవసరమైనపుడు రష్యాప్రధాని కోసిగిన్ కూడా పాల్గొంటారని కూడా ఈప్రకటనలో పేర్కొనబడింది.

మొక్కుల "మానసిక స్థితి"

మాస్కో, డిసెం 9

(టాస్) వాతావరణ పరిస్థితినిబట్టి యెవరిమానసిక పరిస్థితి అయినా మారుతూ వుంటుందని అంటారు- మొక్కుల విషయంలోనూ యిదే సరిగా వర్తిస్తుంది. వాతావరణానికీ, నేలకూ మధ్య నిరంతరం ఉత్పన్నమవుతూ వుండే విద్యుచ్ఛక్తిని బట్టి మొక్కుల "మానసికస్థితి" మారుతూ వుంటుంది. ఈ మార్పుల ప్రభావం మొక్కుల నిర్మాణవిధులపైనా, వేరులగుండా పోషక పదార్థాలను పీల్చుకోవడంపైనా బాగా వుంటుంది. వాతావరణ పరిస్థితులు కాగుండక పోతే మొక్కలు పోషక పదార్థాలను అంత యెక్కువగా పీల్చుకొనవు. ఈ విషయాన్ని టి. చుకుషెల్లీ, ఎల్. అపార్దుజీ అనే జార్జియన్ పరిశోధకులు కనిపెట్టారు.

రష్యన్ భాషాబోధనా సంస్థలో తరగతులు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెం 9

(పీటీఐ) రష్యన్ భాషా బోధనా సంస్థలో ఒక సంవత్సరం రష్యన్ కోర్సు తరగతులు ప్రారంభమయి అప్పుడే వారంరోజులు అయింది.

విద్యార్థులు రష్యన్ భాషాధ్యయనములో చాలా ఆసక్తిని, శ్రద్ధను చూపుతున్నారని విద్యాసంస్థ డైరెక్టర్ శ్రీ యస్. సి. చక్రవర్తి ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. రష్యన్ భాషను బోధించే కొత్త పద్ధతులలో వారుచాలా ఆసక్తిని చూపుతున్నారు.

ప్రస్తుతం ఒక సంవత్సరం రష్యన్ కోర్సులో దేశం వివిధ ప్రాంతాలనుండి వచ్చిన 82మంది విద్యార్థులు వున్నారు వారిలో 14 మంది విద్యార్థినులు కూడా వున్నారు. త్వరలోనే విద్యార్థుల సంఖ్య 100కు పెరుగవచ్చునని శ్రీ చక్రవర్తి చెప్పారు.

మాస్కో విశ్వవిద్యాలయానికి చెందిన ప్రాచ్యభాషా శాస్త్ర, చరిత్ర శాఖ అధిపతి ప్రస్తుతం రష్యన్ బోధించడానికి వచ్చిన ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు అట్టు నాయకుడూ అన ప్రొఫెసర్ ఎ. టి. అస్సెనోవ్ మాట్లాడుతూ, తాను పెంటెచ్చిన పాఠ్య గ్రంథాలసహాయంతో భాష బోధింపబడుతున్నదని చెప్పారు. ఆధునికపాఠ్య ప్రణాళికనూ, ఆధునిక బోధనా పద్ధతులనూ అనుసరించి యీ పాఠ్యగ్రంథాలు వ్రాయబడ్డాయి.

రష్యన్ భాష, సాహిత్యానికి సంబంధించిన 2,500 గ్రంథాలు, రష్యన్ పాఠాలకు సంబంధించిన 15,000 మీటర్ల రికార్డు చేయబడిన టేపు. ఇతర బోధనా సాధనాలు సోవియట్ దేశం నుండి భారతదేశానికి అప్పుడే తీసుకొనిరాబడ్డాయి.

గ్రామ పంచాయతీ ఏర్పరచబడినదని అప్పటి నుండి గ్రామ పంచాయతీ యెన్నో అభివృద్ధి కార్యక్రమముల అమలుపరచి జిల్లాకు స్థాయిలో మొదటి తరగతి బహుమానము సంపాదించినదని మిగతా అభివృద్ధి కార్యక్రమాలలో కూడ ఇదే రీతిగా ప్రజలు సహకరించవలయునని కోరినారు. ముఖ్యముగా పంచాయతి ఆర్థిక పరిస్థితిని బాగుచేయవలెనని ఇందుకై ప్రజలు తమపై విధించబడిన పన్నులను సకాలమున పంచాయతికి అందజేయవలయునని సూచించారు. సర్పంచ్ తమ ఉపన్యాసంలో ఆర్థిక పరిశ్రమల మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి, పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీయుత పి. లాల్ రెడ్డి మరియు మాజీ సర్పంచు శ్రీ రాఘవేంద్రరావుగారలకు కృతజ్ఞతలు తెల్పినారు. శ్రీ విజయరావు పంచాయతి కార్యదర్శిగారు పంచాయతి యొక్క 1964-66 సంవత్సరము మరియు 1-4-1965నుండి 30-11-65 వరకు పంచాయతి యొక్క నికర ఆదాయం, ఖర్చుల నివేదికను చదివి వినిపించారు. ఈ నివేదిక ప్రకారము 1964-65 సంవత్సరంలో పంచాయతి నికర ఆదాయం రు. 5468-02 పై. మరియు ఖర్చు రు 5031-18 పై. మరియు 1-4-65 నుండి 30-11-65 వరకు నికర ఆదాయం రు. 8448-18 పైసలు ఖర్చు రు. 5031-18 పై.

ఆదిలాబాద్ జిల్లాలో కిసాన్ సమావేశం

ఆదిలాబాదు, డిసెం 9

ఆదిలాబాదుజిల్లా 8వ కిసాన్ సమావేశము ఉట్‌నూరునందు ఈనెల 4, 5 తేదీలలో జరుపబడి డాక్టరు బోలెన్ వార్ మరియు శ్రీ దామోదరరావు (న్యాయవాది) శ్రీ తిరుపతిరావుగార్లు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

సిర్‌పూర్, ఆసిఫాబాదు, ఆదిలాబాదు, ఉట్‌నూరు, జైనూర్, బోథ్, నిర్మల్ తాలూకాల నుండి 80 మంది ప్రతినిధులు ఈ సమావేశములో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. విశ్వనాథరావు సమావేశానికి ప్రారంభోత్సవము జరుపుతూ ఇంగ్లాండు, అమెరికాసామ్రాజ్యవాదుల ప్రోద్బలం వల్లనే పాకిస్తాను మనపై దురాక్రమణకు పూనుకున్నదని అన్నారు.

ఇంగ్లాండు, అమెరికా దేశాల చమురు కంపెనీలవారు కూడా కుతంత్రాలు పన్నారని, వెంటనే విదేశీ చమురు కంపెనీలను విదేశీయుల చేతులలో ఉండు కాఫీ, తేయాకుతోటలు, బొగ్గుగనులు జాతీయముచేయబడాలని అన్నారు.

సోవియటు యూనియను సోషలిస్టు స్నేహబృందంలో చేరిన దేశాల నుండి సహాయముపొంది మనం ఆర్థికంగా స్వయం సమృద్ధి కావాలని ఆయన అంటూ భారీపరిశ్రమలను పన్నులనువిధించు ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా నిరసించారు.

భూస్వాములకు అనుకూలముగా యుండు ప్రభుత్వవిధానంవల్లనే కాహోర ధాన్యాల కొరత ఏర్పడిందని ఆయన అన్నారు

అమెరికాదేశపు పి. యల్. 480 ఋణంవల్లనే మన వ్యవసాయాభివృద్ధి దెబ్బతింటున్నదని కూడా ఆయన అన్నారు.

శ్రీ పి. రాజారెడ్డి కిసాన్ సభ కార్యక్రమాల విషయమై వివేచిక సమర్పించారు. ఈవివేచిక పై చర్చజరిగి ఈ చర్చలో అనేకులు పాల్గొన్నారు.

జిల్లాలోని కిసానుల నెదుర్కొంటున్న వివిధ సమస్యలపై తీర్మానాలు ప్రతిపాదించారు.

50 శాతానికంటే పంట తగ్గిన చోట్లలో పన్ను వసూలు చేయరాదని తక్కావీ, తదితర ఋణాలను వసూలు చేయడము మానెయ్యాలని తీర్మానింపబడింది.

చమురు ఇంజన్‌లకు సబ్సిడీలు తక్కావీ ఋణాలివ్వాలని, చిన్న తరహా పేద్దపు నీటివనరులు మరమ్మత్తు చెయ్యబడాలని, నిర్మల్ తాలూకాలోని సర్ణ ప్రాజెక్టు వెంటనే ప్రారంభించాలని తీర్మానింపబడింది.

సర్వసభ్య సమావేశానికి 42 సభ్యులను, కార్యనిర్వాహక సంఘానికి 21 మంది సభ్యులను, డాక్టరు బోలెన్ వార్‌ను అధ్యక్షుడుగా, శ్రీయుతులు దామోదరరావు, పోశెట్టి ఉపాధ్యక్షులుగా, శ్రీయుతులు పి. రాజారెడ్డి, పి. నరసయ్య కార్యదర్శులుగా యెన్నుకొన్నారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో రాబోవు జనవరిలో జరుగబోవు 4వ ప్రదేశ్ కిసాన్ సమావేశానికి 20 మంది ప్రతినిధులను ఎన్నుకొన్నారు.

తెలంగాణా చేనేత సహకార సంఘాల సదస్సు

హైదరాబాద్, డిసెంబర్ 9

12-12-1965న హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ ఆవరణలో చేనేత సహకార సంఘాలసదస్సు జరుగనున్నది. దీనికి హైదరాబాదు కేంద్ర సహకార సమితి అధ్యక్షులు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీగారు అధ్యక్షత వహిస్తారు. ఆలిండియా హైడ్లూము ప్యాబ్రిక్స్ కూపరేటివ్ కోఆపరేటివ్ సొసైటి అధ్యక్షులు శ్రీ మాదాని సోమప్పగారు ఈసదస్సును ప్రారంభిస్తారు. చీరాల సహకార స్పిన్నింగు మిల్లు చైర్మన్ శ్రీ ప్రకాశోటయ్య, నేషనల్ కో-ఆపరేటివ్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షులు శ్రీ మాధవరావు అన్వారిగార్లు ప్రసంగిస్తారు. ఈసదస్సులో చేనేత సహకార సంఘాల వ్యవస్థీకరణ వాటి ఆర్థికసమస్యలు సంఘాల నిర్వహణ ఉత్పత్తి విక్రయ ప్రణాళికలలో కేటాయింపులు మొదలగు ముఖ్యసమస్యలపై చర్చ జరుగుతాయి. కేంద్ర సంఘంలోర్జుతో ఏర్పడిన ఆహ్వాన సంఘానికి కేంద్ర సంఘాధ్యక్షులు శ్రీ పంతం పాపయ్యగారు అధ్యక్షులుగా ఉన్నారు.

సున్నం కోల్పోయే ఎముకలు

జర్మన్ శాస్త్రజ్ఞుల పరిశోధనలు

పశ్చిమ బెర్లిన్, డిసెంబర్ 9

మానవుని దేహములో ఉండే రకరకాల వస్తు సంచయము అతను సజీవుడై ఉన్నంతకాలము రకరకాల మార్పులను పొందుతూ ఉంటుందని ఎన్నో సంవత్సరాల క్రితము నిర్ధారణ చేయటము జరిగింది. దేహములో ఉండే ఇతర వస్తువులతోపాటు, ద్రవ, ఘన పదార్థాలతోపాటు ఎముకలు కూడా మార్పులు చెందుతూ ఉంటాయి రోజులు గడుస్తున్న కొద్దీ ఎముకలలో రంగు, రూపమూ, రుచి మారుతూ ఉంటాయి. ఇవి ఎలా మారేదీ, ఎందువల్ల మారేదీ డాక్టర్లు చాలా కాలముగా ప్రత్యేకమైన పరిశోధనలలో మునిగి తేలుతూవచ్చారు, కాని ఇటీవలనే ఒక కొత్త విషయాన్ని కనిపెట్టగలిగారు. ఎముకలలోని "కాల్షియం అనే పదార్థము కాలగమనము ప్రకారము ఎలా పోయేదీ, ఎంతెంత పోయేదీ సులభముగా కనుక్కోటానికి ఒకమార్గం తెలిసింది- ఇది సెకండ్లకాలములో ముగుస్తుంది- మనిషి దేహములో ఉష్ణోగ్రతను యెలా కనిపెట్టవచ్చో, దీనినికూడా అంతే సులభముగా కనుక్కోవచ్చును. అసలు ఎముకలలో యెంత "కాల్షియం" వుందో కూడా తెలిసిపోవచ్చు, పదార్థాలను విడదీస్తూ, ప్రత్యేకమైన ఎక్స్-రే పాధనముతో ఎముకలలో మొత్తం "కాల్షియం" యెంతవుందో తెలిసిపోవచ్చును, మొత్తం దేహములో ఎముకలు ఎక్కడున్నప్పటికీ యీ కాలమానం వేయవచ్చును.

"కాల్షియం" పోవటం అనేదిసహజముగా రెండు కారణాలవలన జరుగుతుంది- మొదటిది వయస్సు, రోజులు నడిచేకొద్దీ. మనిషి పెరిగి పెద్దవాడవుతున్న కొద్దీ యీ కాల్షియంపోతుంది. రెండవది వ్యాధికారణం, మనిషికి అకస్మాత్తుగా వ్యాధివస్తే యీ వ్యాధి ఫలితముగా "కాల్షియం" పోయే అవకాశం వుంది.

పశ్చిమ బెర్లిన్‌లోని ఫ్రీయూనివర్సిటీలోని రేడియోలాజికల్ ఇన్స్టిట్యూటులో పనిచేసే ప్రధానఅధికారి డాక్టరు ఎర్ట్సుకోక్విస్కీ దీనిని కనుగొన్నారు.

ఇటీవలనే జరిగిన అంతర్జాతీయ రేడియోలాజికల్ ఎగ్జిబిషన్ లో ఆయన దీనిగురించి వివరించారు. ఆయన కనిపెట్టిన యీ కొత్త విధానాన్ని ప్రపంచములోని అన్ని రకాలవారు, శాస్త్రవిజ్ఞానంలో నిపుణులయినవారు మళ్ళీమళ్ళీ పరిశీలించారు. ప్రయోగాలు చేశారు. ఈపద్ధతి ప్రయోజనకారి అని తేలిపోవడముతో యీవిధానానికి, శాస్త్రజ్ఞునికి కూడా ప్రపంచంఅంతటా గౌరవం లభించింది.

మరికొన్ని వివరాలు తెలిశాయి. మానవునిదేహములో 40 ఏట ఎంతో ఎక్కువ "కాల్షియం"తేరే అవసరము వుంది. "రక్తపోటు" మొదలయిన వ్యాధులున్నవారికి "కాల్షియం" పోతుంది. (అంటే సుమారు 60శాతం కాల్షియం పోతుంది)

ఇలాంటి పరిశోధనలు పశ్చిమ జర్మనీకి కొత్తగాదు. లేకపోతే యీ దేశము "శాస్త్రవిజ్ఞానం"లో యింత త్వరితముగా ముందంజ వేయగలి వుండేది కాదేమో!

(యు.పి.ఎస్.)

కరువు పరిస్థితినెదుర్కొనుటకు భారత్‌కు అమెరికా సహాయం

ప్రధాని అమెరికా వెళ్లినపుడు అధ్యక్షులు జాన్సన్ ప్రకటన చేయగల అవకాశం

వాషింగ్‌టన్, డిసెంబర్ 9

కరువు పరిస్థితిని అధిగమించుటకు భారత దేశానికి చేయగల సహాయాన్ని గూర్చి అమెరికా ఆలోచిస్తున్నదని అధికార వర్గాలవారు ప్రకటించారు.

త్వరలో ఈ విషయంపై అధ్యక్షులు జాన్సన్ ఒక ప్రకటన చేస్తారని, బహుశా భారతప్రధాని ఇచ్చటికి వచ్చినపుడు అట్టి ప్రకటన జరిగినా జరుగవచ్చని వీరన్నారు.

నిజామాబాద్ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ

కామారెడ్డి, డిసెంబరు 9

తేది 2-12-65 రోజున కామారెడ్డి ధర్మశాల లో జరిగిన సర్పంచుల సమావేశము శ్రీ పి. రాజేశము పంచాయతీవిస్తీర్ణ అధికారి కామారెడ్డి గారి అధ్యక్షతన జిల్లాలోకల్ లైబ్రరీ అథారిటీకి ఒక సభ్యుని యెన్నికగూర్చి యేర్పాటుచేయవలయునది. అట్టి ఎన్నిక లో ఏకగ్రీవముగా శ్రీ రాజేశ్వరరావు సర్పంచు రెడ్డిపేటగారు ఎన్నిక అయినారు.

తర్వాత శ్రీ కె. రాజారెడ్డి ప్రసిడెంటు పంచాయతి సమితిగారు జిల్లా లైబ్రరీలను అధికము చేయుటకు ఎన్నిక అయిన సభ్యునిని ప్రయత్నంచేయవలసినదిగా కోరిరి శ్రీ రాజేశ్వరరావు తమ ఉపన్యాసములో లైబ్రరీల అభివృద్ధికయి సాయపడ్డులా ప్రయత్నం చేయగలమన్నారు.

ఈపత్రికలో 6-12-65తేదీన ప్రచురించిన ప్రకటనకు సవరణ

ది దివాన్ బహదూర్ రామ్‌గోపాల్ మిల్స్ లి.

29-12-65 తేదీన జరుపుటకుగల కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశం తేది 30-11-65 ప్రకటనకు సవరణ

ప్రత్యేకాంశములు కింద ప్రకటనయొక్క 10, 11 అంశములు:-

పై అంశములకు శీర్షిక భాగంలోవున్నట్టి "సాధారణ తీర్మానం" అనే పదములను "తీర్మానాన్ని ప్రత్యేక తీర్మానంగా" సవరించి చదువుకోగలరు.

పై అంశములలో తీర్మానపు భాగములో పెద్దతరములలో వున్నట్టి "సాధారణ తీర్మానం" పదములను "ప్రత్యేక తీర్మానంగా" చదువుకోగలరు.

ది దివాన్ బహదూర్ రామ్‌గోపాల్ మిల్స్ లిమిటెడ్ తరపున

లక్ష్మీనారాయణ్ రామ్‌గోపాల్ & సన్ ప్రైవేట్ లిమిటెడ్
మేనేజింగ్ ఏజంట్లు

రిజిస్టర్డు కార్యాలయం:
1-2-680, హెచ్చిగూడ,
హైదరాబాద్ (ఆం. ప్ర)
8-12-1965

సం॥ గోపికిషన్ మురళీధర్
గవర్నింగ్ డైరెక్టర్

కంపెనీ సభ్యులందరికి ఈ సవరణను విడిగా తెల్పబడింది.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
(అర్గనైజేషన్ & మెథడ్స్ శాఖ)
హైదరాబాద్-(ఆం.ప్ర.)

ప్రకటన

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం 112 సెక్షన్‌లోని 21 వ క్లాజులో చదువబడు 586 సెక్షన్ (87) (48) క్లాజులప్రకారం, హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములలో మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడినవాటిలో పార్కులు, ఉద్యానవనములు, పబ్లి

ప్రకటన

విషయం: త్రైన్నా వాటర్ సప్లయి

సివిల్ పనులతోసహా 23½ గంటలలో 6-10 లక్షల గ్యాలన్ల శక్తిమంతమయిన రేటుతో ఫిల్టరేషన్ ప్లాంటుకు, మెకానికల్ పరికరముల సప్లయి, డెలివరీ, ఏర్పాటుకొరకు టెండర్లు స్వీకరించే ఆఖరుతేదీని 6-12-65 నుండి 21-12-65 కు పొడిగించబడింది. టెండర్ డాక్యుమెంట్లకై దరఖాస్తులు 15-12-65 వరకు తీసుకోబడును.

కృష్ణారావునరం
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్. డబ్ల్యు. ఎస్.)
తేది: 1-12-65. హిమాయత్‌నగర్, హైదరాబాద్-ఆం.ప్ర.)

ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, నల్లగొండ

ఆగ్జిలరీ నర్సు మిడ్‌వైఫరీ ట్రైనింగ్ 1966
ప్రకటన

ప్రభుత్వ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఆగ్జిలరీ నర్సు మిడ్‌వైఫరీ శిక్షణ తరగతిలో చేర్చుకొనుటకు స్త్రీ అభ్యర్థినులనుండి 20-12-65 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు:

1. అభ్యర్థి భారతదేశ పౌరులై యుండవలెను.
2. అభ్యర్థినుల వయస్సు 17 సంవత్సరములలోపు కాని 30 సంవత్సరముల పైగా గాని యుండరాదు.
3. విద్యార్హతలు: పదవతరగతి ఉత్తీర్ణులై యుండవలెను. అంతకన్న యెక్కువ విద్యార్హతలున్నవారికి ప్రాముఖ్యత యివ్వబడును.
4. స్వర్ణకారుల పిల్లలకు ప్రాముఖ్యత నివ్వబడును.
5. అభ్యర్థినులు పెండ్లికానివారై యుండవలెను. లేదా విడాకులుపొందినవారై యుండవలెను. లేదా పిల్లలు లేనివారై యుండవలెను. దరఖాస్తు ఫారములో యీ క్రింద నుదాహరింపబడిన అర్హత పత్రములు జతపరుపవలెను.

1. ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెటు అసిస్టెంటు సర్జను హోదా కలవారిదై యుండవలెను.
2. మూడు సంవత్సరములలోపల వాక్సినేషన్ లేదా రివాక్సినేషన్ చేసిన సర్టిఫికెటు యుండవలెను.
3. విద్యార్హత సర్టిఫికెటు, నడవడి సర్టిఫికెటు, స్కూల్ లీవింగ్ సర్టిఫికెటు ఆయా అధికారుల నుండి పొంది జతపరచవలెను.
4. స్వంత ఫోటో పాస్‌పోర్టు సైజు జతపర్చవలయును.

శిక్షణ:- శిక్షణ కాలములో రెండు సంవత్సరము లుండవలెను. 1 వ జనవరి 1966 నుండి శిక్షణ తరగతి ప్రారంభింపబడును. అభ్యర్థినులను మూడు మాసముల ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి తదుపరి శిక్షణ నివ్వబడును. అభ్యర్థినులు ఎగ్రిమెంటు బాండ్లను మరియు సెక్యూరిటీ బాండ్లను నిర్ణీతమైన ఫారములోనింపి దాఖలు చేయవలెను,

ఉపకారవేతనము:- అభ్యర్థినులకు నెలకు రూ. 50.00 లు స్టయిఫండ్ శిక్షణకాలంలో యివ్వబడును.

వసతి గృహ సౌకర్యము:- ఉచిత వసతి గృహ సౌకర్యములు ఏర్పాటు చేయబడును.

దరఖాస్తు ఫారములో యీ క్రింది నుదహరింపబడిన వివరములతో పూర్తి చేసి 20 వ డిశంబరు, 1965 తేదీలోపల జిల్లా వైద్యారోగ్యాధికారిగారి పేర పంపించవలెను.

1. పూర్తి పేరు. 2. వయస్సు. 3. పుట్టినతేదీ. 4. విద్యార్హత సర్టిఫికెట్లు మరియు ఏ భాషలో చదివినది. 5. జన్మస్థానము. 6. అవివాహిత లేక విడాకులు పొందినవా. 7. చిరునామా. 8. స్వంతచిరునామా కల 9 అం. 4 అం. కవరు జతపర్చవలెను. ఇంటర్వ్యూకు పిలచినపుడు స్వంతఖర్చులతో హాజరు కావలెను.

డా॥ ఎ. కె. ఎం. బద్రుద్దీన్,
జిల్లా వైద్యారోగ్యాధికారి,
నల్లగొండ.



హైదరాబాద్-ఎ

శనివారం డిసెంబర్ 1.

(405.4 మీ 740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7-30 వాద్య సంగీతం, 7-45 సుగం సంగీత్, 8-00 అం-వా, 8-15సంకీర్తనము, 8-30 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. అందరమొకటే నాటిక, రచన: వి. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి, 1-00 తరుణభారతి, 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 చహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమం, 3-00 కన్నడ శ్రోతలకు, 3-15 మరాటీ శ్రోతలకు, 3-30 బాలానందం, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు,5-35 విజయవాడవలె, 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష, ధరలు, 7-30 విజ్ఞానశాస్త్ర పరిశోధనా సమీక్ష, 7-45 అంతర్జాతీయ సహకార సంవత్సరం: సిద్ధత రూపకము, (తెలుగు), 8-00 కిరాతకిరాత్ అర్జున్ కా యుద్ధ ఉదాహరణాత్మక సంగీతం (హిందీ) దేశభక్తి విద్యాలంకార్, 8-10 సుగం సంగీత్, 8-20 ప్రసంగం(ఉర్దూ), 8-30ఢిల్లీనుండిరిలే, 8-45 డి. ఆమేల్: వేణువు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 అం-వా, 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(89.42 మీ (3355 కిలో సై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు వలె, 9-00 ప్రసార సమాప్తి.

11-45 మీనాక్షి రామనాథం 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వాద్య సంగీతం, 2-10 లలిత సంగీతం, 2-30 శర్మిష్ఠ సంగీత రూపకము రచన: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి. సంగీత: పాలగుమ్మి విశ్వనాథం, 3-30 హైదరాబాదు ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎవలె. 8-00 మీనాక్షి రామనాథం, 8-55 హైదరాబాదు ఎ వలె, 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 హైదరాబాదు ఎ వలె, 11-05 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 పాల పెల్లి, 8-00 అం-వా, 8-15హిం-వా 8-30 పళని విజయలక్ష్మి. 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే), 1-00 తరుణభారతి (హైదరాబాదు నుండిరిలే). 1-30 అం-వా. 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 6-00 అం-వా, 6-05 పద్యపఠనం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం (హైద్రాబాదునుండిరిలే), 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాద్ నుండిరిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-30 విజ్ఞానపరిశోధనా సమీక్ష (హైదరాబాద్ నుండి రిలే). 7-45 రూపకం (హైదరాబాద్ నుండి రిలే), 8-00 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 8-30 ఢిల్లీనుండిరిలే. 8-45 లలిత సంగీతం. 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 విరామ సంగీతం, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, (ఢిల్లీ నుండిరిలే), 11-00 అం-వా, 11-05 ప్రసార సమాప్తి.

హరిజన్ ఫ్రెండ్స్ అసోసియేషన్

హైదరాబాదు, డిసెంబరు 9

హరిజన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశము 5-12-65 నాడు శ్రీ పి. భాగయ్యగారి అధ్యక్షతన జరుపబడెను. శ్రీ కె. పద్మనారాయణగారు 1964-65సంవత్సరపు నివేదికను చదివిరి. ఈ దిగువ కార్యవర్గసభ్యులు1965-66సంవత్సరమునకు గాను ఎన్నుకొనబడిరి:

అధ్యక్షులు యం సత్యనారాయణ అధ్యక్షులు వీరేందర్‌కుమార్ అగర్‌వాల్, ఉపాధ్యక్షులు బి రఘునాథ్‌రావు, కార్యదర్శి పి లక్ష్మీనారాయణ, ఉపకార్యదర్శులు యస్. లక్ష్మణ్, కె దశరథ్, కోశాధికారి పి రాంమూర్తి, జనరల్ కార్యదర్శి యం.బి.ఆర్. ఈశ్వర్.

సంగీతం, 2-30 శర్మిష్ఠ సంగీత రూపకము రచన: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి. సంగీత: పాలగుమ్మి విశ్వనాథం, 3-30 హైదరాబాదు ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎవలె. 8-00 మీనాక్షి రామనాథం, 8-55 హైదరాబాదు ఎ వలె, 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 హైదరాబాదు ఎ వలె, 11-05 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 పాల పెల్లి, 8-00 అం-వా, 8-15హిం-వా 8-30 పళని విజయలక్ష్మి. 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే), 1-00 తరుణభారతి (హైదరాబాదు నుండిరిలే). 1-30 అం-వా. 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 6-00 అం-వా, 6-05 పద్యపఠనం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం (హైద్రాబాదునుండిరిలే), 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాద్ నుండిరిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-30 విజ్ఞానపరిశోధనా సమీక్ష (హైదరాబాద్ నుండి రిలే). 7-45 రూపకం (హైదరాబాద్ నుండి రిలే), 8-00 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 8-30 ఢిల్లీనుండిరిలే. 8-45 లలిత సంగీతం. 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 విరామ సంగీతం, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, (ఢిల్లీ నుండిరిలే), 11-00 అం-వా, 11-05 ప్రసార సమాప్తి.

నెహ్రూ ఆదర్శాలను పాటించాలి

పిల్లలకు మేయరు హితవు

హైదరాబాదు, డిసెంబరు 9

హైదరాబాదు దిల్‌సుఖ్‌నగర్‌లో వున్న బాపూజీ బాలానంద సంఘము వారు ఈనెల 6 వ తేదీన నెహ్రూ జయంతిని వైభవంగాజరుపుకొన్నారు. ఈ సభకు హైదరాబాదునగర మేయరు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. బాలానంద సంఘ అధ్యక్షురాలు శ్రీమతి కె.హైమావతి స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీయం సుబ్బారావు సంఘ కార్యకలాపాలను వివరించారు నెహ్రూజీబాల్యంలోని కొన్ని ఘట్టాలను వివరిస్తూ శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి బాలలందరు నెహ్రూచాచా చూపిన ఆదర్శాలను పాటించాలని ఉద్బోధించారు. పిల్లలపట్ల నెహ్రూజీకిగల ప్రేమాభిమానాలు ఎంత గాఢమైనవో సోదాహరణముగా తెలిపారు మేయరు. తరువాత ప్రముఖ కవులు శ్రీ లోయి భీమన్న, శ్రీఉత్పల సత్యనారాయణాచార్య ప్రభుత్వ సాధారణ పరిపాలనాశాఖ కార్యదర్శి శ్రీ మంగుఅప్పారావు ప్రసంగించారు. ఆరోజు చక్కటి సాంస్కృతిక కార్యక్రమములుఏర్పాటయ్యాయి. సుశీలా ఆర్కెస్ట్రా. శ్రీ బి. విన్సెంటు లలిత సంగీతము విపించారు బాలసత్యురాలయిన కుమారి ఉపమాక సూర్యకుమారి చక్కగా పాడింది. చిరంజీవులు పి రామారావు. యం. మృదుల, నెహ్రూని స్ఫురిస్తూ పాడారు. శ్రీమతి సరోజినీ వసంతరావు దర్శకత్వము క్రింద సంఘ సభ్యులు చేసిన దీపనృత్యము సభికులను అలరించజేసింది. లోగడ జనరల్ నాలెడ్జిటెస్టులో గెలుపొందిన చిరంజీవులు యు. జవహర్‌లాల్, టి. అమర్‌నాథ్, ఎ. కుముద్వతికి మేయరు సర్టిఫికెట్లు అందజేశారు. చిరంజీవులు యమ్. భారతి, యమ్ భాగ్యరేఖ, యమ్ ప్రేమలత, ప్రమీలారాణి, కె.రమాదేవి వై. విజయ, టి.రమణకుమారి, బి. సీతామహాలక్ష్మి, టి.హెచ్. నిరజ, టి. కె. ఉష, ఎ. ఉష, టి కె. కుంతి, కె. అంబాభవాని, ఎ. కుముద్వతి, బి ఆర్. లత, వి.ఆర్. గీత, ఈ నృత్యములో పాల్గొన్నారు పిమ్మట వై. విజయ పాడిన "కట్నం" శ్రీ యమ్. సుబ్బారావు పాడిన "దీక్ష"అనునాటికలను చక్కగా ప్రదర్శించారు. ఈ నాటికలకు కార్యదర్శి శ్రీ యమ్. సుబ్బారావు దర్శకత్వము వహించారు. వీటిలో పాల్గొన్నబాలు చిరంజీవులు కె. శివరామకృష్ణ, పి అమర్‌నాథ్, పి రామారావు, యమ్ భారతి, వై.విజయ, పి రమణకుమారి, ఎ కుముద్వతి, యమ్.వి. సీతామహాలక్ష్మి.

కోశాధికారిణి కుమారి కె. శశికళ వందనసమర్పణ మందజేశారు. "జనగణమతో" జయోత్సవం జయప్రదముగా ముగిసింది.

ఆదిలాబాద్ జిల్లా శివనూరు మోసము కేసు తీర్పు

నిందితులకు శిక్షలు, జరిమానాలు

ఆదిలాబాద్, డిసెం 9

ఆదిలాబాదుజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ వి. వెంకటరమణగుప్త శివనూరు మోసము కేసులో తీర్పు చెబుతూ మొదటి ముద్దాయి ఆర్.సి. పువ్వాని 6 నెలల కఠిన కారాగారశిక్ష, 500 రూపాయల జరిమానా, రెండవ ముద్దాయి వై జామ్‌షరీఫ్‌కు 6 నెలల కఠిన కారాగారశిక్ష, 25 రూపాయలు జరిమానా విధించారు.

మిగతా ఆరుగురు ముద్దాయిలు అల్లావుద్దీన్ ఘోరీ, కాజా మోయినుద్దీన్, యాద్‌గిరిరావు. నూరుల్లా హుస్సేని, సయ్యద్ మహమూద్‌లను విడుదల చేశారు.

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ తాలూకా శివనూర్ గ్రామములో పాకిస్తాన్‌కు వెళ్ళిపోయిన ఒకరైతు భూమి 1954 సంవత్సరంలో పువ్వాని అను ఒకసంధి కాందిశీకుని తండ్రికి మంజూరు చేయబడింది. పువ్వాని తన తండ్రితో షిరీకైన పరీఫ్ మరి 5 గురి సహాయముతో సర్వే సెటల్‌మెంటు వారి కార్యాలయంలోని రికార్డులో తనకు మంజూరు చేసిన భూమిలో ఖరీదుగల చేతుచెట్లుఉన్నట్లు దిద్దుబాట్లు చేశాడు. పువ్వాని తనతండ్రి తరపున ఈతప్పుడు రికార్డుఆధారంపై ఆ చేతు చెట్లను నరికి కర్రను రవాణా చేయుటకు పర్మిట్లు పొందెను. 20,000 రూపాయలు కిమ్మత్తుగలకర్రను అమ్ముకముచేసి రెండోదఫా విక్రయించుటకు మరికొంత కర్రను తన డిపోలో సిద్ధం చేసియుంచెను. జిల్లా అటవీశాఖాధికారికి ఒక అజ్ఞాతవ్యక్తి పిటిషన్ రూపేణా దానిని విచారణ కొరకయి ఆయన పోలీసుశాఖకుపంపారు. పోలీస్ వారు విచారించి ముద్దాయిలపై నేరము మోపిరి. ప్రథమ విచారణ జరిగిన తదుపరి కేసు సెషన్స్‌కోర్టుకు బదిలీచేయబడింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. శ్రీహరిరావు ప్రభుత్వము తరపున ఈ కేసులో వాదించారు.

12వ సంయుక్త వారం

చలనచిత్రరంగంలో ఒక మైలు రాయి
రామానంద్‌సాగర్ వారి.

ఆర్జూ
(ఈస్టుమన్ కలర్)

నిర్మాత, దర్శకుడు:
రామానందసాగర్

సంగీతం:
శంకర్ జైకిషన్

తా: రాజేందర్‌కుమార్, సాధన, ఫిరోజ్‌ఖాన్, నజీమా, నజీర్‌హుసేన్, ధుమల్, నాజాపాల్సికర్, మాలిక.

జమ్‌ఖుద్ - హైదరాబాద్
ఆషా- కాలిబండ
మినర్వా- హైదరాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ప్రభావ చిత్రం ప్రారంభం:
2-30, 6-00, 9-30

మరియు ప్లేట్ బారంగాబాద్
లక్ష్మి- గుల్బర్గా
-కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

నేడు 2-30 గం॥ విడుదల
శివశక్తి మూవీస్:

* పక్కలో బల్లెం * (తెలుగు)

రాహత్ మహల్ సత్యటాకీస్
ముషీరాబాద్ అల్వాల్
ప్రతిరోజు 3 ఆటలు 2-30, 6-00, 9-30
-ఈస్టిండియా రిలీజ్

10 వ సంయుక్త వారం

అంజలీదేవి సమర్పించు:
చిన్నీ బ్రదర్స్ వారి:

సతీ సక్కుబాయి

తా॥ అంజలీదేవి, రంగారావు, గుమ్మడి, శాంతారావు, రేలంగి, సూర్యకాంతం, గిరిజ.

దర్శకత్వం:
వేదాంతం రాఘవయ్య

సంగీతం:
ఆదినారాయణరావు

సాగర్- హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు
భారత్ టాకీస్ - మహబూబ్‌నగర్
శ్రీనివాసమహాల్ - ఖమ్మంమెట్
అశోక్ - నిజామాబాద్

—వాణి రిలీజ్

14వ సంయుక్త వారం

నేటినుండి: అమల్ టాకీస్- చిక్కలగూడ
ప్రసాద్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు * (కలర్ బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు
సంగీతం: కె. వి. మహదేవన్
పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా॥ నూతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, వాసంతి, చలం, చదలవాడ, అల్లు రామలింగయ్య.

సెలెక్ట్ బొల్లారమ్ — అమర్ టాకీస్ చిక్కలగూడ
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు తీరంధాజ్ కరీంనగర్ — వెంకటలక్ష్మిటాకీస్ ఖమ్మంమెట్

తదుపరిమార్పు: శ్రీరామటాకీస్ - కొత్తగూడెం
-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

4 వ సంయుక్త వారం

ప్రణయ సన్నివేశాలు, వినోదం, సంగీతతోనిండిన అత్యంతాకర్షణీయచిత్రం
ఉత్తమ చిత్రాన్:

* దో దిల్ *



నిర్మాణం: ఎన్. సి. సిప్పి
దర్శకత్వం: హృషీకేశ్ ముఖర్జీ
సంగీతం: హేమంత్‌కుమార్

తా: రాజశ్రీ, విశ్వజిత్, ప్రాణ్, మెహమూద్, ముంతాజ్.

ప్యాలెస్ (థియేటర్-మ్యాగ్నిఫిషెంట్) హైద్రాబాద్
అంజలి (థియేటర్ డిలక్స్) సికింద్రాబాదు
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

మరియు తీరంధాజ్ గుల్బర్గా, పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్, నాజ్ పర్భని

4 వ సంయుక్త వారం

అకిల్పిత జీవనసమ్మోదంతో పవిత్రక్షేత్రగాథను రూపించిన
ఉత్తమ ఉల్లాసకర చిత్రం
శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్:

శ్రీసింహాచల క్షేత్ర మహిమ
(తెలుగు)
(వరాహనరసింహస్వామి మాహాత్మ్యం)

తా॥ శాంతారావు, రేలంగి, చలం, రాజనాల, నాగయ్య, కృష్ణకుమారి, గిరిజ, ఇ. వి. సరోజ.

దర్శకత్వం: బి. వి. ప్రసాద్
సంగీతం: టి. వి. రాజు

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు లక్ష్మి-వరంగల్ ప్రభాత్-నిజామాబాద్

—ఎస్. ఎన్. ఎ. పి. రిలీజ్



మీవంటి విరక్తిగలిగి కారు యజమాన్లు టైర్లను రిట్రెడ్ చేయించుకొని వాటివల్ల పూర్తి ప్రయోజనం పొందగోరుతారు. అయితే, రిట్రెడ్ అని స్పష్టంగా కనిపించే టైర్లు వాడటం మీకు ఇష్టముండదు. టివియస్ రిట్రెడ్ టైర్లు కొత్తవిలాగే కనిపిస్తయి; అవి రిట్రెడ్‌లని మీకు మాత్రమే తెలుసు.

టివియస్ ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లో కల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)

మదురై - కోయంబత్తూరు - మద్రాసు - పుదుక్కోట్టై - తిరుచిరాపల్లి - తిరువళ్ళూరు.

దివాన్ దేవిడివద్ద

12-12-65 ఆదివారం ఉ॥ 10-0 గం. వేలం

పెద్ద మొత్తములోగల రంగూన్ టేక్ ఉడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, కరుగే టెడ్ జింక్ షీట్స్ బరన్ ర్లల్స్, ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు సైకిళ్లు, పర్యే ఆఫ్ ఇండియా స్టోర్స్ పనికిరాని వస్తువులు ఓరియంటల్ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ సూచనల ప్రకారము ఉడ్ కటింగ్ మెషినరీ విడి భాగములు మరియు ఉపయోగకరమైన వస్తువులు గలవు.

రేపే తనఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

ఫోన్: 44111

మీ నీరును వృధా చేయకండి

వ్యవసాయదారులకు విజ్ఞప్తి

మాచే తయారుచేయబడిన ఆర్. సి. సి. సిమెంటు పైపులను జిల్లాపరిషత్తు, పంచాయతి సమితులు, పబ్లిక్ వర్క్స్ శాఖలందు కూడా సప్లయిచేయుచున్నాము.

సంప్రదించండి:

ఎన్. ఆర్. రుద్ర సిమెంటు పైప్స్ కంపెనీ

కొత్తపల్లి: జి. కరీంనగరం.

17-12-65 శుక్రవారం

మ॥ 12-15 కు గొప్ప విడుదల

మాతృదేశ సరిహద్దుల రక్షణలో మన జవాన్ల ధైర్యసాహసాలు, త్యాగాల చిత్రీకరించిన గాథాచిత్రం

వారి పోరోచిత కృత్యాల తిలకించుటకు సిద్ధంగా వుండండి!

చేతన్ ఆనంద్స్:

*** హకీఖత్ ***

రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం



తా: ధర్మేంద్ర, బాలరాజ్ సహాని, జయంత్, చాంద్ ఉస్మాని, మాతనసటి ప్రియ.

రచన, దర్శకత్వం: చేతన్ ఆనంద్

సంగీతం: మదన్ మోహన్

రాయల్ హైదరాబాద్ — **నటరాజ్** నిజామాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

మరియు

గుల్జార్ బోరంగాబాద్ — న్యూమదన్ గుల్బర్గా — హబీబ్ వాండేడ్ — అలంకార్ లాతూర్ — రఘువీర్ పర్భణి

తదుపరి మార్పు: పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్ — చంద్రకాంత్ రాయ్‌చూర్

4వ సంయుక్తవారం

సాగరరంగాలలోని సాహసకృత్యాలతో సంభ్రమాశ్చర్యచకితులజేయుచిత్రం

వైడ్ ఆఫ్ ఆసియా ఫిలిమ్స్:

సాత్ సమందర్ పార్

తా: దారాసింగ్, అమిత, రామ్‌కుమార్, టైగర్ జోగేందర్, ఉల్లాస్, కమల్ మెహర.

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్ — సంగీతం: చిత్రగుప్త

ప్రకాశ్-హైదరాబాద్ — **మనోహర్**-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

-శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

నేడే మ॥ 12-30కు గొప్ప ప్రారంభం

ఉన్నత కుటుంబాలగాథను నయనానంద కరంగా చిత్రీకరించబడినది

అత్యంత సాహసకృత్యాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యాలు ప్రతి సన్నివేశం ప్రేక్షకుల నానంద పరుస్తుంది.

ది మిస్టరీస్ ఆఫ్ ప్యారిస్

(డ్యాలిస్కోప్) (ఈస్ట్‌మన్ కలర్)

తా: జీన్ మారిస్, డానిరాబిన్.

ప్రభాత్-హైద్రాబాద్

నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు:

12.30, 3.30, 6.30, 9.30

6వ సంయుక్తవారం

దేశాభిమానాన్ని ప్రబోధించే ఉత్తమ కళాఖండం

ఫిల్మాలయా సమర్పించు రోనో ఫిలిమ్స్:

తూహి మేరి జిందగి

తా: కొ-నూతన నటులు: దేబ్ ముఖర్జి, నివేదిత, సలోమి, దర్శన్, లతాసిన్హా, అమర్, జాగిర్దార్,

నిర్మాత: ఎస్. ముఖర్జి — రచన, సంగీత, దర్శకత్వం: రోనోముఖర్జి

అశోక్ హైదరాబాద్ — నేటినుండి: **శ్రీశాయ్** బోల్లారమ్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

—మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్

టెండర్ నోటీసు

మా షక్కర్ నగర్ ఫ్యాక్టరీ నుండి 4/5 టన్నర్ కామర్ రెండు లారీలు మరియు 2 టన్నర్ పోర్టులారీలో ఒకటి "యథాస్థితి" పద్ధతిపైన కొనుటకుగాను సీల్డు టెండర్లు దిగువ సంతకము చేసినవారికి 27-12-65 సోమవారం సా॥ 3-0 గంటలకు అంద జేయవలెను. వాహనముల ఇతర వివరములు, టెండర్ నిబంధనలు: యీ కార్యాలయమునుండి ఆఫీసు వేళలలో పొందవచ్చును.

ఏ కారణము తెలుపక ఏ టెండరయిన పూర్తిగాకాని కొంత భాగము కాని అంగీకరించుట లేక నిరాకరించుటకు మేము హక్కు కలిగి యున్నాము. మరియు సరైన ధర రాని యెడల అమ్మకం నిలిపి వేయుటకు కూడా హక్కు గలదు.

ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-ఆం.ప్ర. తేది 7-12-65

సేల్స్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

బాంబర్ల స్థానే ఖండాంతర క్షిపణులకు ప్రాధాన్యం

అమెరికా యుద్ధ వ్యూహంపై మాక్‌నమారా వివరణ

వాషింగ్‌టన్, డిసెంబర్ 9

బాంబర్లకు ఇచ్చే ప్రాధాన్యాన్ని ఇకమీదట ఖండాంతరాలకు పయనించగల క్షిపణులకు ఇస్తామని అమెరికా రక్షణ మంత్రి మాక్‌నమారా చెప్పారు.

రష్యా బాంబర్ల ప్రమాదం తగ్గింది గనుక ఇంటర్ సెప్టర్ ఫయిటర్ విమానాల సంఖ్యను తగ్గించుతామని కూడా వీరు చెప్పారు.

1971కి యుద్ధ వైమానికబలం మూడింట రెండు వంతులు తగ్గించబడుతుందని అమెరికా కాంగ్రెసు వర్గాల వారంటున్నారు. ఇందువల్ల ఇంత వరకూ ఉన్న 1600 బాంబర్ల సంఖ్య 250 తగ్గించబడుతాయి.

నేడు, రేపు, ఆదివారం ఉ॥ 10-30 కు ప్రత్యేక ఆటలు:

రాజ్యం పిక్చర్స్:

హరిశ్చంద్ర (తెలుగు)

తా: ఎస్. వి. రంగారావు, లక్ష్మీరాజ్యం, గుమ్మడి, గిరిజ, రేలంగి

రాజేశ్వర్- సికింద్రాబాద్

గుత్తదారీ విచారణకమిటీ రిపోర్టు లోకసభకు సమర్పణ

కొత్తఢిల్లీ, డిసెంబరు 9

గుత్తదారీ విధానం అభివృద్ధి కాకుండా చూచుటకు ప్రభుత్వము శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పరచాలని గుత్తదారీ విచారణ కమిటీ సూచించింది. ఇందుకు అనువుగా ఒక ముసాయిదా బిల్లును కూడా ప్రభుత్వానికి సమర్పించింది.

ఈ కమిటీ రిపోర్టును నిన్న లోకసభకు ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి సమర్పించారు.

శ్రీ ఎన్. టి. రామారావు బృందం సినీకళాకారులకు స్వాగతం!

దేశభక్తి ప్రపూరితులై, దేశసరిహద్దుల రక్షణకై ప్రాణాలొడ్డి పోరాడే జవానుల సంక్షేమనిధి సేకరణకై ఆంధ్ర పట్టణాలలో వినోద ప్రదర్శనలిచ్చి, ముఖ్యవీధులలో యాచించి లక్షోపలక్షలు సేకరించిన ఆంధ్ర సినీ కళాకారుల బృందానికి రాజధానీనగర పౌరుల గౌరవాభిమానసీరాజనాలు!!

నేడు సాయంత్రం 2-30 నుండి రాత్రి 7-00 వరకు

హైదరాబాదు ముఖ్యవీధులలో (ఆబిడ్స్‌నుండి బయలుదేరి, మోజంజాహి మార్కెట్, ఉస్మాన్‌గంజ్, సిద్ధియంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగుడా, సుల్తాన్‌బజార్, నారాయణగూడ, చిక్కడపల్లి)

మన నటీనటులు వర్యటించేప్పుడు క్రమశిక్షణ, త్యాగం ప్రదర్శించాలి.

రేపు రాత్రి 7 గం.కు నిజాం కళాశాల ఆవరణలో

ప్రధాని గౌ॥ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సమక్షంలో

ఆంధ్ర రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షతను వినోద, ప్రబోధాత్మక ప్రదర్శనలు:

"దంత వేదాంతం"

రచన: శ్రీ భమిడిపాటి.

నటవర్గం: ఎస్. వి. రంగారావు, మిక్కిలినేని, ధూళిపాళ, కె. వి. ఎస్. శర్మ, రామకృష్ణ, భూసారపు, శ్రీమతి ఛాయాదేవి.

"దేశభక్తి"

రచన:- శ్రీ మధురశ్రీ.

నటవర్గం: శ్రీయుతులు శాంతారావు, రాజనాల, రామకృష్ణ, ఎ. వి. సుబ్బారావు (జూ), కృష్ణారావు, శ్రీనివాసరావు, ప్రసాద్, కుమారి సుమతి.

"జయం మనదే"

-రచన:-

శ్రీ సముద్రాల (జూ), మహారథి.

-పాటలు:-

శ్రీ నారాయణరెడ్డి.

-నటవర్గం:-

శ్రీయుతులు ఎన్. టి. రామారావు, ముక్కామల, పద్మనాభం, పేకేటి, సత్యనారాయణ, బాలకృష్ణ, వేణుమాధవ్, రామచంద్రరావు, జగ్గారావు, సుబ్బారావు, కృష్ణారెడ్డి, పాంబతివరావు పార్టీ, కుమారి దేవిక, శ్రీమతి లక్ష్మీరాజ్యం.

నాట్యములు:- శ్రీమతి రాజసులోచన, కుమారి గీతాంజలి.

సంగీతం: శ్రీ ఘంటసాల.

గమనిక:- డోనర్లు, రూ. 100/- టిక్కెట్లు కొన్నవారు ఫతేమైదాన్ కొట్లలో 2వ నెంబర్ షాపులోగల హైదరాబాద్ సన్నాహక సంఘం ఆఫీసుకువచ్చి వారు ప్యాసులు తీసుకొనవచ్చును.

స్థలవిరాళం:

మెనర్స్: ఈస్టిండియా ఫిలిమ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్, సికింద్రాబాద్.

ప్రధాన మంత్రి రాక

11-12-1965 తేదీన సాయంత్రం 6-55 గంటలకు నిజాం కాలేజి మైదానంలో

ఎన్. టి. రామారావు బృందం సమర్పించు సాంస్కృతిక ప్రదర్శన

ప్రవేశపద్ధతి



Edited printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Hyderabad A. P.